నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మల్కాజిగిరి: వసంతపురి సబ్‌స్టేషన్ 11 కేవీ గణేష్ టెంపుల్ బీజేఆర్ నగర్ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు బీజేఆర్‌నగర్, పీవీఎస్ కాలనీ, సత్తిరెడ్డినగర్, సత్య రాఘవేంద్రకాలనీ, వసంతపురి కాలనీ, వెంకటేశ్వరనగర్, ప్రశాంత్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ గోపాల్ తెలిపారు.

భవానీ నగర్ పరిధిలో..

మల్లాపూర్: 33/11 కేవీ మల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని భవానీనగర్ ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మల్లాపూర్ విద్యుత్ ఏఈ నాగ రాజు తెలిపారు. ఈ కారణంగా భవానీనగర్, కెఎల్‌రెడ్డి నగర్, హెచ్‌సీ ఎల్ కాలనీ, మల్లాపూర్ విలేజ్, ఎస్వీనగర్, మైప్లవర్ పార్క్, మల్లాపూర్ మసీద్ ,పఠాన్‌బస్తీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

సరస్వతీ ఫీడర్ పరిధిలో..

బోడుప్పల్: సమ్మర్ యాక్షన్ పనుల నేపథ్యంలో 11 కేవీ సరస్వతీనగర్ ఫీడర్ పరిధిలో శనివారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరస్వతీనగర్, శ్రీనగర్, విజయపురి కాలనీ, శ్రీలక్ష్మీనగర్, ఉదయ్‌నగర్, అశోక్‌నగర్, ప్రశాంత్‌నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

రీట్రీట్ కాలనీ ఫీడర్ పరిధిలో..

అల్వాల్: విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు. అల్వాల్ సబ్‌స్టేషన్ 11కేవీ రీట్రీట్ కాలనీ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 1:30 నుంచి 2 గంటల వరకు రీట్రీట్ కాలనీ, భవానీనగర్, వీబీఆర్ గార్డెన్స్, 11కేవీ భూపతిరావునగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 02:30 నుంచి 3 గంటల వరకు భూపతిరావునగర్, శక్తిగణేష్ నగర్, అల్వాల్ హిల్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నారు.


- మచ్చబొల్లారం సబ్‌స్టేషన్ 11కేవీ రాధా సత్సంగ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:30 వరకు రుక్మిణి ఎన్‌క్లేవ్, పెద్ది పర్మారెడ్డి కాలనీ, సంజీవ్‌రెడ్డి ఫంక్షన్‌హాల్, గణేష్ ఎన్‌క్లేవ్, రాయల్ ఎన్‌క్లేవ్, రాందేవ్ బాబా టెంపుల్, లక్ష్మీనగర్, అదేవిధంగా 11కేవీ బాలాజీ రైస్ మిల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి 3:30 వరకు మచ్చబొల్లారం, లాల్‌రెడ్డి ఎన్‌క్లేవ్, సెలెక్ట్ టాకీస్, రుక్మిణి ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు వివరించారు.

జ్ఞాన సరస్వతీ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ జ్ఞానసరస్వతీ అమ్మవారి దేవాలయం 21 వ వార్షిక బ్రహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే బ్రహోత్సవాల్లో భాగంగా గణపతిపూజ, పుణ్య హవచనము, ధ్వజారోహణం, మండపారాధన, గణపతి హోమం, సాయత్రం సహస్ర కుంకుమార్చన, రాత్రి పల్లకీ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ హరీష్, ఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత



అల్వాల్: మచ్చబొల్లారం ప్రాంతానికి చెందిన పెయింటర్ రాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. ఈ విషయం తెలియడంతో అల్వాల్ రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ తోట దశమంత్‌రెడ్డి శుక్రవారం రాజు అంత్యక్రియల నిమిత్తం ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

వాడవాడలా రంగుల హరివిల్లు

- ఘనంగా హోలీ సంబరాలు
- నృత్యాలతో సందడి
- పలు ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు
- కాలనీల్లో పండుగ వాతావరణం

హోలీ పండుగను శుక్రవారం మల్కాజిగిరి, ఉప్పల్ డివిజన్ల పరిధిలో సందడిగా జరుపుకున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు రంగులు చల్లుకుంటూ ఆటపాటలతో సందడి చేశారు. పలు అపార్ట్‌మెంట్‌లు, కాలనీల్లో డీజేలు హోరెత్తించాయి.

–మల్కాజిగిరి, ఉప్పల్ జోన్ బృందం



బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ కార్యాలయం వద్ద



చింతల్‌బస్తీ రామక్రిష్ణ రెసిడెన్సీలో..



హోళీ వేడుకల్లో దివ్యాంగులు



హోలీ సందడిలో యువకులు



విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీలో..



ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో.



హోలీ వేడుకల్లో మునిగితేలుతున్న చిన్నారులు



హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అంజయ్య



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు.



బాలాజీ హిల్స్ ఫేస్3లో..



ఇందిరానెహ్రునగర్‌లో..



ఉప్పల్ అపురూప జగపతి హైట్స్ అపార్ట్‌మెంట్‌లో..









వాణినగర్‌లో బీజేపీ నాయకుల సంబరాలు





కుషాయిగూడలోని మహా ఇనిస్టిట్యూట్‌లో..



గుల్మోహార్ గార్డెన్ అపార్ట్‌మెంట్‌లో..



హెచ్‌బీకాలనీలో..



వెంకట్‌రెడ్డి నగర్‌లో..



రామంతాపూర్ బాలకృష్ణానగర్‌లో..



హబ్సిగూడలో...



హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



అల్వాల్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

ముగిసిన ‘కురుక్షేత్ర-25’ క్రీడా పోటీలు

ఘట్‌కేసర్: ఘనాపూర్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (కేపీఆర్ఐటీ)లో కొనసాగుతున్న ‘‘కురుక్షేత్ర- 25’’ జాతీయ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ క్రీడా మండలి కార్యదర్శి, జేఎన్టీయూహెచ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ దిలీప్ కబడ్డీ, క్రికెట్, త్రోబాల్, వాలీబాల్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కేపీఆర్ ఐటీ చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, వైస్ చైర్మన్ ప్రశాంత్, డైరెక్టర్ సుధీర్‌ప్రేమ్ కుమార్, ప్రిన్సిపాల్ రవీంద్ర ఏక్లార్కర్, శ్రీనివాస్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు, క్రీడాకారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఘట్‌కేసర్: రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి ఘట్‌కేసర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఎన్ఎఫ్‌సీ నగర్ రైల్వే వంతెనపై వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తిని హైదరాబాద్ వైపు నుంచి భువనగిరి వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు ఘట్‌కేసర్‌లో సమాచారం అందించాలని సూచించారు.

పేదలకు సేవ చేయడంలో ముందుండాలి



వెంకటేశ్ యాదవ్‌ను సత్కరిస్తున్న వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: పేద, మధ్యతరగతి ప్రజలకు సేవ చేయడంలో రాజకీయ నాయకులు ముందుండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. కాంగ్రెస్ నాయకుడు గుర్రాల వెంకటేశ్‌యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయనను వజ్రేష్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్, స్థానిక నాయకులు సత్కరించారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

బోడుప్పల్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సస్పెన్షన్‌కు నిరసనగా బోడుప్పల్ బీఆర్ఎస్ నేతలు శుక్రవారం అంబేడ్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నేతలు కొత్త చక్రపాణిగౌడ్, కాటపల్లి రాంచంద్రారెడ్డి, కొత్త రవిగౌడ్, బందారం శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికం

కుషాయిగూడ: మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీలో జగదీష్‌రెడ్డి వాఖ్యలను వక్రీకరిస్తూ సస్పెండ్ చేయడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో గుణపాఠం చెబుతారన్నారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల తిరస్కరణకు గురైందన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు చెదరగొట్టే క్రమంలో ఉద్రిక్తత నెలకొంది. ఉప్పల్ ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, బద్రోద్దీన్, నేమూరి మహేష్‌గౌడ్ , కనకరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు..

మహిళ అదృశ్యం



అలివేలు (ఫైల్)

ఉప్పల్: ఓ మహిళ అదృశ్యమైన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామంతాపూర్ దేవేందర్ నగర్ ప్రాంతానికి చెందిన గుర్రాల వెంకన్న భార్య గుర్రాల అలివేలు(42) ఈ నెల 2న పెద్ద కూతురు వద్దకు వెళ్తున్నట్లు చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించినా ఫలితం లేక పోయింది. దీంతో ఆమె భర్త వెంకన్న ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

శ్రీ గురుచరిత్ర గ్రంథావిష్కరణ

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఈశ్వరగారి నరహరి శర్మ రచించిన ‘శ్రీ గురుచరిత్ర’ సంక్షిప్త గ్రంథాన్ని శుక్రవారం పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యానంద భారతి స్వామి పుష్పగిరి పీఠంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ.. దైవాన్ని ఏ రూపంలోనైనా ఏకాగ్రతతో పూజించాలని, తద్వారా సత్ఫలితాలు పొందవచ్చన్నారు. త్రిమూర్తి స్వరూపమైన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి గురు చరిత్ర పారాయణం చేస్తే శుభం జరుగుతుందన్నారు. గ్రంథ రచయిత నరహరి శర్మ, పుష్పగిరి సంస్థానం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పానుగంటి చంద్రమౌళి, దత్త ఉపాసకులు నూకల ప్రభాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

రమణీయం సత్యదేవుని కల్యాణం





రామంతాపూర్ : శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి 52వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి కల్యాణం వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య వేలాది భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు, ఆలయ ఈఓ విజయ భారతి, ఫౌండర్ ట్రస్ట్ మెంబర్ కోట్ల నర్సింహారెడ్డి, ప్రధాన అర్చకులు తిరుపతి ఆచార్య, శేషాచార్య సీతారామాచార్య, ఆలయ సిబ్బంది శంకర్‌తో పాటు అభివృద్ధి కమిటీ మెంబర్లు పూస సత్తయ్య, జగదీష్‌కుమార్, విజయభాస్కర్, బాబురావు, అశోక్, అంబిక తదితరులు పాల్గొన్నారు.